TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-131 పేజీలు:-4 బుధవారం 22-04-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

- కాల్పుల విరమణ పొడిగించడం ఇష్టంలేదన్న ట్రంప్
- ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని వ్యాఖ్య
- విరామ సమయంలో అదనపు ఆయుధాలను సమకూర్చుకుంటామని వెల్లడి



ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాల్పుల విరమణను పొడిగించడం తనకు ఏమాత్రం ఇష్టం లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని, ఒప్పందం కుదుర్చుకోవాల్సిందేనని తేల్చిచెప్పారు. చర్చల నేపథ్యంలో, ఈ విరామ సమయాన్ని వినియోగించుకుని అమెరికా సైన్యం అదనపు

## ఇరాన్‌కు చైనా సాయం



- అమెరికా పట్టుకున్న నౌకతో గుట్టురట్టు?
- హర్మూజ్ జలసంధిలో ఇరాన్‌కు చెందిన నౌకను అడ్డగించిన అమెరికా
- షిప్‌లో క్షిపణుల కోసం రసాయనాలు ఉన్నాయని నిక్కీ హేలీ ఆరోపణ
- చైనా నుంచి వస్తున్న ఈ నౌక ఇరాన్‌కు చైనా సాయానికి నిదర్శనమన్న హేలీ
- అమెరికా చర్యను 'సాయుధ దోపిడీ'గా అభివర్ణించిన ఇరాన్

అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. హర్మూజ్ జలసంధిలో అమెరికా విధించిన దిగ్బంధనాన్ని ఉల్లంఘించి ప్రయాణిస్తున్న ఇరాన్ నౌకను అమెరికా నౌకాదళం స్వాధీనం చేసుకుంది. అయితే, చైనా నుంచి వస్తున్న ఈ నౌకలో క్షిపణుల కోసం ఉద్దేశించిన రసాయన

# రేవంత్‌కు కడుపు మంట.!

- ఢిల్లీ పర్యటనపై హరీష్ రావు కీలక వ్యాఖ్యలు..
- తెలంగాణలో యూత్ సచ్చిపోయిన్రా..?
- ఢిల్లీ పర్యటనపై హరీష్ రావు కీలక వ్యాఖ్యలు.
- జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరికపై కవిత సంచలన వ్యాఖ్యలు..



2లో


ముఖ్యమంత్రి రేవంత్ పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. అంతే కాకుండా

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా కేసీఆర్ మరో కీలక సమావేశం ఏర్పాటు



ఈ నెల 27న తెలంగాణ భవన్‌లో అత్యున్నత స్థాయి సమావేశంపార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా భేటీ భవిష్యత్ పోరాటాలకు శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్న గులాబీ బాస్ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సందర్భంగా, పార్టీ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 27వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అత్యున్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా ఈ భేటీ జరగనుంది. పార్టీ సభ్యత్వాల పునరుద్ధరణ - మిగతా 2 లో

## కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను కానీ!: హరీశ్ రావు



తన ఢిల్లీ పర్యటనపై రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని విమర్శ విషయం ఉన్నవారు ఎవరూ ఇలాంటి పనులు చేయరన్న హరీశ్ రావు రేపు సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ ఉందని వెల్లడి తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తాను ఢిల్లీకి వెళ్లానని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయన - మిగతా 2 లో

## తమిళనాడులో ఊహించని ఫలితాలు వస్తాయి




2 లో..

- ★ కూటముల లెక్కలు, పార్టీల అంచనాలు తారుమారవుతాయన్న విజయ్
- ★ విజిల్ సత్తా ఏమిటో ఫలితాలు చెబుతాయన్న విజయ్
- ★ డీఎంకేను ఇంటికి పంపించేందుకు ఇదే చివరి ప్రచారమన్న విజయ్

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు వస్తాయని, కూటముల లెక్కలు, పార్టీల అంచనాలు ఈ ఎన్నికల్లో

## 'న్యాయం జరిగింది, భారత్ మర్చిపోదు'





2 లో..

- పహల్గాం ఉగ్రదాడికి ఏడాది పూర్తి- ఆపరేషన్ సిందూర్‌ను గుర్తుచేసిన ఆర్మీ
- కొన్ని సరిహద్దులను అస్సలు దాటకూడదు
- భారతదేశం మర్చిపోదు
- పహల్గాంలో ఉగ్రదాడికి ఏడాది పూర్తయిన వేళ భారత ఆర్మీ ట్వీట్

జమ్ము కశ్మీరులోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగి ఏడాది పూర్తయిన వేళ ఆపరేషన్ సిందూర్‌ను గుర్తు చేస్తూ భారత ఆర్మీ ఒక - మిగతా 2 లో

## డీల్ కుదరకుంటే బాంబులు వేస్తామన్న ట్రంప్

- మరోమారు శాంతి చర్చలకు యూఎస్, ఇరాన్
- కాల్పుల విరమణే లక్ష్యంగా
- పాకిస్థాన్ కు జేడీ వాన్స్, ఖలీబాఫ్
- రీజినల్ అఫీషియల్స్ వెల్లడి



2లో

పశ్చిమాసియా ఉద్రిక్తతలు తగ్గించేందుకుగాను, మరో రౌండ్ శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా, ఇరాన్ సిగ్నల్ ఇచ్చాయని ఇద్దరు రీజినల్ అధికారులు మంగళవారం తెలిపారు. పాక్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా జరిగిన మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో, తాజా వార్త రావడం గమనార్హం. అయితే ఈ చర్చల సమయం, తేదీకి సంబంధించి అటు అమెరికా కానీ, ఇటు ఇరాన్ కానీ ధ్రువీకరించలేదు. పైగా తమదేశాధికారులు

## కేరళలో ఘోర విషాదం



- బాణసంచా పరిశ్రమలో పేలుడు, 13 మంది మృతి
- త్రిస్సూర్ పూరం వేడుకల్లో భారీ పేలుడు
- ఘటనలో 13 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం
- అప్రమత్తమైన కేరళ ప్రభుత్వం, సహాయక చర్యలు ముమ్మరం
- ఘటనపై విచారణకు ఆదేశించిన అధికారులు

కేరళలోని ప్రసిద్ధ త్రిస్సూర్ పూరం వేడుకల్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. బాణసంచా తయారీ కేంద్రంలో - మిగతా 2 లో

## ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం

- తమిళనాడులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం
- చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి మీడియా సమావేశం
- డీలిమిటేషన్‌పై డీఎంకే, కాంగ్రెస్ తీరును ఎండగట్టిన చంద్రబాబు
- మహిళా రిజర్వేషన్లను అడ్డుకుని దక్షిణాదికి నష్టం చేశారని ఆవేదన
- మాతృభాషను గౌరవిద్దాం.. ఇతర భాషలపై ద్వేషం వద్దని హితవు



2లో

అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల కల్పన జరగాలంటే అది ఒక్క ఎన్డీఏతోనే సాధ్యమని, తమిళనాడు రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగల శక్తి ఎన్డీఏ కూటమికి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా

## వెంకట్రామిరెడ్డి డిస్మిస్‌పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్



- ఉద్యోగ సంఘ నేత వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేసిన సర్కారు... మండిపడ్డ జగన్
- ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వం అణిచివేస్తోందని ఆరోపణ
- హామీలు నెరవేర్చలేక భయంతోనే చంద్రబాబు కక్ష సాధింపు చర్యలు అంటూ ఆగ్రహం
- అశోక్ బాబు విషయంలో ఓ నీతి, ఇతరులకు మరో నీతా అని ప్రశ్న

ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డిని సర్వీసు నుంచి తొలగించడంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఎన్నికల్లో ఇచ్చిన - మిగతా 2 లో

## అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్

ఈ నెల 23న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు



2 లో..

- అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రీన్యూ భారీ సోలార్ ప్లాంట్
- రూ. 5,400 కోట్ల పెట్టుబడితో ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రం
- ఏప్రిల్ 23న శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఈ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి పైగా ఉపాధి అవకాశాలు

ఏపీలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ సంస్థ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ

# అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్

మొదటిపేజీ తరువాయి – పెట్టుబడికి రంగం సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో సుమారు రూ. 5,400 కోట్ల వ్యయంతో సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ రీన్యూ ఎనర్జీ గ్లోబల్ (=వచీవ౩) ముందుకొచ్చింది. ఈ మెగా ప్రాజెక్టుకు ఏప్రిల్ 23న ముఖ్యమంత్రి చంద్రబాబు, రీన్యూ సీఈఓ సుమంత్ సిన్హాతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 4,200 కోట్లతో 6 గిగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ ప్లాంట్‌ను, మరో రూ. 1,200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్‌ను రీన్యూ నిర్మించనుంది. కేవలం 24 నెలల రికార్డు సమయంలోనే ఈ ప్లాంట్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,100 మందికి పైగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సోలార్ పీవీ మాడ్యూల్స్, సెల్స్ తయారీకి అత్యంత కీలకమైన ఇంగోట్స్, వేఫర్లను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా సోలార్ సరఫరా రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ ప్లాంట్ దోహదపడనుంది. 2015 నుంచి రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న రీన్యూ, ఇప్పటికే అనంతపురం జిల్లాలో రూ. 22,000 కోట్లతో దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ కాంప్లెక్స్‌ను నిర్మిస్తోంది. తాజా ప్రాజెక్టుతో కలిపి రాష్ట్రంలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి పారిశ్రామిక ముఖచిత్రం మారనుందని నిపుణులు భావిస్తున్నారు.

# ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి – ఆయుధ సామాగ్రిని సమకూర్చుకుంటుందని ఆయన తెలిపారు. ఇరాన్‌పై దాడులు తిరిగి ప్రారంభించేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉందని, తాను ఆదేశిస్తే అదే జరుగుతుందని హెచ్చరించారు. తదుపరి చర్చల్లో పురోగతి కనిపిస్తే కాల్పుల విరమణను కొనసాగిస్తారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, కాల్పుల విరమణ కొనసాగించాలనుకోవడం లేదని అన్నారు. తమకు అంత సమయం కూడా లేదని తెలిపారు. కాగా, కాల్పుల విరమణ నేడో, రేపో ముగియనుంది.

# తమిళనాడులో ఊహించని ఫలితాలు వస్తాయి

మొదటిపేజీ తరువాయి – తారుమారవుతాయని ప్రముఖ సినీ నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. విజిల్ సత్తా ఏమిటో ఫలితాలు చెబుతాయని అన్నారు. ఎన్నికల్లో ఒకప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవని అన్నారు. తరం మారిందని, సంప్రదాయ ఓటింగ్ లెక్కలు ఇప్పుడు చిత్తు కానున్నాయని జోస్యం చెప్పారు. డీఎంకేను ఇంటికి పంపించేందుకు ఇదే చివరి ప్రచారమని, స్టాలిన్ సర్ ఇంటికే పరిమితమవుతారని జోస్యం చెప్పారు. బీజేపీకి చెందిన ఒక మంత్రి తనను నటుడు అంటున్నారని, నేను నటుడిని అన్న మాట వాస్తవమేనని, కానీ రాజకీయాల్లో మాత్రం నటుడిని కాదని అన్నారు. కానీ వీరు రాజకీయాల్లో నటులు అని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామని చెప్పి బీజేపీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఒక్కడిని ఓడించడం కోసం అందరూ ఏకమయ్యారని వ్యాఖ్యానించారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా కేసీఆర్ మరో కీలక సమావేశం ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి – కార్యక్రమంపై కేసీఆర్ ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని రీ-ఆర్గనైజ్ చేసే దిశగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జెడ్పీ మాజీ చైర్మన్లను ఆహ్వానించారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, భవిష్యత్ పోరాటాల కోసం శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యంగా రజతోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా ఒక భారీ యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించే అవకాశం ఉంది.

# వెంకట్రామిరెడ్డి డిస్మిస్‌పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్

మొదటిపేజీ తరువాయి – హామీలను నెరవేర్చాలని అడిగినందుకే ప్రభుత్వం కక్ష సాధించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలు, పీఆర్సీ, ఐఆర్ వంటివి అమలు చేయాలని కోరడమే వెంకట్రామిరెడ్డి చేసిన నేరమా అని జగన్ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రశ్నించే గొంతుకలను 'రెడ్ బుక్' రాజ్యాంగంతో అణిచివేయాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో సీఎం స్థాయిలో అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారని ఓ సీఐ బాధపడితే, ఆయన్ను కూడా ఉద్యోగం నుంచి తొలగించడం చంద్రబాబు నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. గతంలో ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షుడిగా ఉన్న అశోక్ బాబు, ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూనే కర్ణాటకలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారం చేసినప్పుడు ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోలేదని జగన్ నిలదీశారు. తమ వారికి ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్, 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలను రెండేళ్లు గడిచినా నెరవేర్చలేదని జగన్ విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేసి వారిని రోడ్డున పడేశారని, సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి పెంచి వారి మరణాలకు కారణమయ్యారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం తప్పులు చేస్తోంది కాబట్టే, ప్రశ్నించే వారికి భయపడుతోందని జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.


# కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను కానీ!: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి – చెప్పిన పని కోసమే తాను, వినోద్ కుమార్ తదితరులం వెళ్లామని చెప్పారు. ముఖ్యమంత్రి పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు చెప్పారు. కానీ తన ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని, మీడియా వాళ్లతో అర్థం లేని బ్రేకింగ్‌లు పెట్టించారని ఆరోపించారు. విషయం ఉన్న వారు ఎవరైనా ఇలాంటి పనులు చేయరని, విషయం లేనివారే ఇలా చేస్తారని విమర్శించారు.

## రేపు ఓటుకు నోటు కేసు విచారణ

రేపు ఓటుకు నోటు కేసు కూడా సుప్రీంకోర్టులో విచారణకు రానుందని, ఆ కేసు గురించి న్యాయవాదులతో చర్చించామని అన్నారు. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం తరఫున అనామక లాయర్‌ను పెట్టారని విమర్శించారు. నిందితుల తరపున మాత్రం ప్రముఖ లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారని చెప్పారు. రేపటి విచారణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముద్దాయిగా ఉన్నారని గుర్తు చేశారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్ గాంధీతో, ఉదయం బీజేపీ వారితో తిరిగారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిన్న బయటకు వచ్చినందనే రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేశారని అన్నారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సిన సొమ్మును పంట చేతికి వచ్చాక ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి, తమ పార్టీ అధినేత కేసీఆర్ స్థాయి ఏమిటో తెలంగాణ ప్రజలకు నిన్నటి బహిరంగ సభలతో అర్థమైందని అన్నారు. కేసీఆర్ జగిత్యాల సభ ప్రసంగాన్ని 36 లక్షలమంది చూస్తే, రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కేవలం 4 లక్షలమంది మాత్రమే చూశారని అన్నారు. రేవంత్ రెడ్డి తెలిసి చేశారో లేక తెలియక చేశారో కానీ కేసీఆర్ సభ సమయంలోనే రేవంత్ రెడ్డి తన సభను ఏర్పాటు చేసుకోవడంతో ఎవరి రేటింగ్ ఏమిటో తెలిసిందని అన్నారు.

# ఇరాన్‌కు చైనా సాయం..



మొదటిపేజీ తరువాయి – సామగ్రి ఉందని రిపబ్లికన్ పార్టీ నేత, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సంచలన ఆరోపణలు చేశారు. "ఈ వారాంతంలో హర్మూజ్ జలసంధిలో అమెరికా పట్టుకున్న నౌక, చైనా నుంచి ఇరాన్‌కు వెళ్తోంది. ఇందులో క్షిపణుల కోసం రసాయన సామగ్రి ఉంది. ఆగమని పదేపదే హెచ్చరించినా అది ఆగలేదు" అని నిక్కీ హేలీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇరాన్ పాలనకు చైనా మద్దతిస్తోందన్న వాస్తవాన్ని ఇకపై విస్మరించలేమని ఆమె వ్యాఖ్యానించారు. అమెరికా దళాలు 'టౌస్కా' అనే ఇరాన్ జెండా ఉన్న కంటైనర్ షిప్‌ను గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్‌కు చెందిన చాబహార్ పోర్ట్ సమీపంలో అదుపులోకి తీసుకున్నాయి. ఈ నౌక ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ షిప్పింగ్ లైన్స్ (ఐఆర్ఐఎస్ఎల్) సమూహానికి చెందింది. అమెరికా చర్యను 'సాయుధ దోపిడీ'గా ఇరాన్ అభివర్ణించింది. దిగ్బంధనాన్ని ఎత్తివేసే వరకు చర్చలకు హాజరుకాబోమని స్పష్టం చేసింది. మరోవైపు రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం ఈ నౌకలో సైనిక, పౌర అవసరాలకు వాడే ద్వంద్వ వినియోగ వస్తువులు ఉండవచ్చని అమెరికా భద్రతా వర్గాలు ప్రాథమికంగా అంచనా వేస్తున్నాయి. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి సహాయం చేస్తోందన్న ఆరోపణలతో అమెరికా ఇప్పటికే 2019లో ఐఆర్ఐఎస్ఎల్ సంస్థపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

# ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం

మొదటిపేజీ తరువాయి – మంగళవారం నాడు చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎంకే, కాంగ్రెస్ పార్టీల వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల వల్ల రాష్ట్రం ఎలా నష్టపోతుందో వివరించారు.

## రాహుల్, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల విషయంలో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేశాయని చంద్రబాబు ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రాన్ని ఓడించామని డీఎంకే, కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి పార్టీలు భావిస్తున్నాయి. కానీ వాస్తవానికి వారు ఈ దేశ మహిళలను, దక్షిణాది రాష్ట్రాలను ఓడించారు. జనాభాతో సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా 50 శాతం పెంచాలనేది కేంద్రం ప్రతిపాదన. ఆ పెరిగిన సీట్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయి. దీనివల్ల దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు. ఈ ఫార్ములా కంటే మెరుగైనది మరొకటి ఉంటుందా? అయినా, కేవలం రాజకీయ కారణాలతో ఈ రెండు బిల్లులను అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?" అని చంద్రబాబు ప్రశ్నించారు. "సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేను దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఎందుకు ఆలోచిస్తాను? నేను దక్షిణాది వైపే మాట్లాడుతున్నాను. 2001లో వాజ్‌పేయి హయాంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రతిపాదన వస్తే, అది దక్షిణాదికి నష్టమని చెప్పి నేనే ఆపించాను. ఈ విషయాన్ని ఇండియా కూటమి పార్టీలు గుర్తుంచుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.

## తమిళనాడుకు గత వైభవమేదీ?

ఒకప్పుడు దక్షిణ భారతదేశానికే కేంద్రంగా ఉన్న చెన్నై, ఇప్పుడు హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలతో పోటీ పడలేకపోతోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "తమిళనాడులో అభివృద్ధి ఆగిపోయింది. శాంతిభద్రతలు క్షీణించాయి. మహిళలపై నేరాలు, కస్టోడియల్ మరణాలు, డ్రగ్స్ వాడకం పెరిగిపోయాయి. గతంలో తమిళనాడుకు గొప్ప చరిత్ర ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి ఉందా? జరిగిన కొద్దిపాటి అభివృద్ధి కూడా కేంద్ర నిధుల వల్లే. చెన్నై రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, చెన్నై-బెంగళూరు-అమరావతి హైస్పీడ్ రైలు కారిడార్ వంటివి కేంద్రం చొరవే. డీఎంకే లాంటి పార్టీల వల్ల రాష్ట్రం వెనుకబడుతోంది" అని విమర్శించారు.

## ఇప్పుడు ఏపీని చూడండి

కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి పథంలో పయనిస్తోందో చంద్రబాబు వివరించారు. "దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి. డబ్బులు లేకున్నా, ల్యాండ్ పూలింగ్ వంటి వినూత్న పద్ధతిలో రాజధాని నిర్మిస్తున్నాం. ఇదంతా కేంద్రం సహకారంతోనే సాధ్యమైంది. తమిళనాడులోనూ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి జరుగుతుంది" అని ఆయన భరోసా ఇచ్చారు.

## భాషా రాజకీయాలు వద్దు

ప్రధాని మోదీపై వ్యతిరేకతతో భాషాపరమైన బేధాలు సృష్టించడం సరికాదని చంద్రబాబు హితవు పలికారు. "మాతృభాషను గౌరవించాలి, కానీ ఇతర భాషలపై ద్వేషం వద్దు. హిందీని కేంద్రం జాతీయ భాషగా ప్రకటించలేదు. ప్రధాని మోదీ సైతం మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని చెబుతున్నారు. భాష పేరుతో అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు" అని అన్నారు. నదుల అనుసంధానం ద్వారా తమిళనాడు నీటి కష్టాలు తీరతాయని, అది ఎన్డీఏతోనే సాధ్యమని తెలిపారు. తిరువళ్లువార్ నుంచి అబ్దుల్ కలాం వరకు ఎందరో మహనీయులు పుట్టిన ఈ గడ్డపై ప్రజలు పురోగామి ఆలోచనలతో ఎన్డీఏకు మద్దతివ్వాలని కోరారు.

# 'న్యాయం జరిగింది, భారత్ మర్చిపోదు'

మొదటిపేజీ తరువాయి – ట్వీట్ చేసింది. మానవత్వపు హద్దులు దాటినప్పుడు, ప్రతిస్పందన నిర్ణయాత్మకంగా ఉంటుందని హెచ్చరించింది. న్యాయం జరిగిందని, భారతదేశం ఐక్యంగా నిలుస్తుందని భారత సైన్యం స్పష్టం చేసింది. కొన్ని సరిహద్దులను అస్సలు దాటకూడదు, భారతదేశం మర్చిపోదు అని రాసి ఉన్న ఒక గ్రాఫిక్స్‌ను ఈ ట్వీట్‌కు భారత ఆర్మీ జతపర్చింది. 2025 ఏప్రిల్ 22న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పహల్గాంలోని టూరిస్టులు లక్ష్యంగా జరిపిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. టూరిస్టులను చంపే ముందు వారి మతం గురించీ ఉగ్రవాదులు ప్రశ్నలు అడిగినట్లు వెల్లడైంది. ఇందుకు ప్రతీకారంగా 2025 మే 7 నుంచి 10 వరకు ఆపరేషన్ సిందూర్‌ను భారత్ నిర్వహించింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంతో పాటు వందలాది ఉగ్రవాదులను కడతేర్చింది.

## వేదనలోనే బాధిత కుటుంబాలు

పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలు నేటికీ ఆ షాక్ నుంచి బయటికి రాలేకపోయాయి. ఉగ్రవాదుల పైశాచిక చేష్టల కారణంగా తమ వాళ్లను కోల్పోయామనే మానసిక వేదన వారిని వెంటాడుతోంది. ఈ వివరాలను ఓ బాధిత కుటుంబం మాటల్లోనే చూద్దాం. ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్నారు, ఇవ్వలేదు : ప్రశాంత కుమార్ శతపథి భార్య "నా భర్త పేరు ప్రశాంత కుమార్ శతపథి. ఆయన పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయారు. పాక్ ఉగ్రవాదులు నా భర్తను పొట్టన పెట్టుకున్నారు. మా ఆయన చనిపోయి ఏడాది గడిచింది. కానీ ఈ వ్యవధిలో నాకు నా భర్త గుర్తుకు రాని రోజంటూ లేదు. మా ఆయన ఇంట్లో ఉంటే జీవితమే వేరేలా ఉండేది. అప్పట్లో నేనొక తాత్కాలిక ఉద్యోగం చేసేదాన్ని. కానీ ఇప్పుడది నాకు తప్పనిసరిగా మారింది. ఎందుకంటే కుటుంబ భారం మొత్తం నేనే మోయాల్సి ఉంది. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర సర్కారు గతంలో హామీ ఇచ్చింది. ఆ హామీని నిలుపుకోవాలి. నా పిల్లల చదువు ఖర్చులను భరిస్తామని, ఆర్థికసాయం అందిస్తామని అప్పట్లో మాట ఇచ్చారు. ఆర్థికసాయమైతే అందింది. కానీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేదు. కొన్ని రాష్ట్రాల్లో పహల్గాం మృతుల కుటుంబీలకు విద్యార్హతల ప్రాతిపదికన ఇప్పటికే ఉద్యోగాలిచ్చారు. నాకిచ్చిన హామీలను వీలైనంత త్వరగా ప్రభుత్వం నెరవేర్చాలి" అని పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన ప్రశాంత కుమార్ శతపథి భార్య తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తడాఖా

గతేదాది పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై భారత్ చాలా రకాలుగా చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఆపేసింది. గతంలో పాక్‌తో కుదిరిన సింధూ నదీజలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. భారత్‌పై ఏ రకమైన ఉగ్రదాడి జరిగినా ఉపేక్షించేది లేదని అప్పట్లో ప్రధాని మోదీ పాక్‌ను తీవ్రంగా హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మే 7న తెల్లవారుజామున పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీఓకే)లలోని ఉగ్రవాద స్థావరాలపై భారత త్రివిధ దళాలు మెరుపు దాడులు చేశాయి. లష్కరే తయ్యిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు చెందిన స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు. దీంతో బార్డర్‌లో కాల్పులను పాక్ తీవ్రతరం చేసింది. డ్రోన్లతో భారత సరిహద్దు ప్రాంతాలపై దాడులు చేసేందుకు యత్నించింది. వీటిని భారత గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థంగా ఎదుర్కొన్నాయి. భారత మిస్సైల్, డ్రోన్, వైమానిక దాడుల్లో పాక్‌లోని సైనిక, వైమానిక స్థావరాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ దుస్థితిలో మే 10న కాల్పుల విరమణకు తాము సిద్ధమని భారత్‌ను పాక్ వేడుకుంది. అందుకు వెంటనే భారత్ అంగీకారం తెలిపింది.

## ఆపరేషన్ మహాదేవ్ : ఉగ్రవాదులు హతం

ఇక పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదుల ఏరివేత కోసం భారత సైన్యం 2025 జులై 28న ఆపరేషన్ మహాదేవ్‌ను నిర్వహించింది. ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు లష్కరే తయ్యిబా ఉగ్రవాదులను ఈ ఆపరేషన్‌లో భారత భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.

# డీల్ కుదరకుంటే బాంబులు వేస్తామన్న ట్రంప్

మొదటిపేజీ తరువాయి – ఎవరూ పాకిస్థాన్ చేరుకోలేదని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ పేర్కొంది. కాగా, పాకిస్థాన్? నేతృత్వంలోని మధ్యవర్తులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ ఖలీబాఫ్ తమ బృందాలతో కలిసి బుధవారం తెల్లవారు జామునే ఇస్లామాబాద్ చేరుకుంటారని సదరు అధికారులు తెలిపారు. అయితే మీడియాతో మాట్లాడే అధికారం లేకపోవడంతో, ఆ అధికారులు తమ పేర్లను వెల్లడించలేదు. వాస్తవానికి ఏప్రిల్? 8న ప్రారంభమైన కాల్పుల విరమణ ఒప్పందం ఈ బుధవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజా చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## బాంబులు వేస్తాం!

ఏదిఏమైనప్పటికీ శాంతి చర్చల విషయంలో ఇరుదేశాలు తమ పంతాన్ని వీడడం లేదు. ఒకవేళ నిర్ణీత గడువులోగా ఒప్పందం కుదరకపోతే బాంబు దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే? హెచ్చరించారు. "నిజానికి నేను బాంబు దాడులే జరుగుతాయని ఆశిస్తున్నాను. ఇలాంటి కఠినమైన ధోరణితోనే చర్చలకు వెళ్లడం సరైనదని నేను భావిస్తున్నాను. మేమంతా సిద్ధంగా ఉన్నాం. మా సైన్యం దాడులు చేయడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తోంది" అని ట్రంప్ అన్నారు. ఒకవేళ తదుపరి రౌండ్ చర్చల్లో పురోగతి కనిపిస్తే కాల్పుల విరమణ గడువును పొడిగిస్తారా అని విలేకరులు అడగగా, "నాకు అది ఇష్టం లేదు. మన దగ్గర అంత సమయం కూడా లేదు. ఇరాన్?కు ఒక అవకాశం ఉంది. వారు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి" అని ట్రంప్ తేల్చిచెప్పారు. అయితే ట్రంప్ బెదిరింపులకు కౌంటర్?గా, తమ వద్ద ఇంకా బయటపెట్టని కొత్త ఎత్తుగడలు ఎన్నో ఉన్నాయని ఇరాన్ పేర్కొనడం గమనార్హం.

## ఇరాన్ కు ప్రాతినిధ్యం వహించేది ఎవరో

ఇరాన్ తో చర్చలకు అమెరికా తరఫున జేడీ వాన్స్ ప్రాతినిధ్యం వహిస్తారని ఇప్పటికే వైట్ హౌస్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం ఇప్పటి వరకు తమ ప్రతినిధి ఎ వరో స్పష్టం చేయలేదు.

## హర్మూజ్ జలసంధి సంగతేంటి

పశ్చిమాసియా ఉద్రిక్తల సమయంలో హర్మూజ్ జలసంధిపై ఇరాన్ పట్టు సాధించింది. అందుకే ఇరాన్ హర్మూజ్ పై పట్టును సడలించేలా ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే ఇరాన్ ఓడరేవులను దిగ్బంధించింది. ప్రపంచంలోని 20 శాతం ముడి చమురు, సహజ వాయువు ఈ జలసంధి ద్వారానే రవాణా అవుతుంది. కానీ దీనిపై ఇప్పుడు ఇరాన్? నియంత్రణ ఉండడంతో వారి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వాస్తవానికి యుద్ధానికి ముందు ఈ జలసంధి అంతర్జాతీయ షిప్పింగ్?కు పూర్తిగా అందుబాటులో ఉండేది. మళ్లీ అదే పరిస్థితి రావాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు.

## మొదటి రౌండ్ చర్చలు విఫలమైంది అందుకే!

యూఎస్ -ఇరాన్ మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలం కావడానికి ప్రధాన కారణం- ఇరాన్ అణు కార్యక్రమం, ప్రాంతీయ ప్రాక్సీ గ్రూపులు, హర్మూజ్ జలసంధి అంశాలపై ఏకాభిప్రాయం రాకపోవడమే. అమెరికా తమపై బెదిరింపులకు దిగడాన్ని సహించమని, బెదిరింపుల నీడలో తాము చర్చలకు అంగీకరించమని ఖలీబాఫ్ ఇంతకు ముందే స్పష్టం చేశారు.

## పాక్ ఆశాభావం

మరోవైపు అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల కోసం టెహ్రాన్ తన ప్రతినిధుల బృందాన్ని పంపుతుందని పాకిస్థాన్ అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఇస్లామాబాద్ లో భద్రతను కట్టుదిట్టం చేశారు. వేల సంఖ్యలో సిబ్బందిని మోహరించి, విమానాశ్రయ మార్గాల్లో గస్తీని పెంచారు. ఏప్రిల్ 11, 12 తేదీల్లో జరిగిన మొదటి రౌండ్ సమావేశాల కంటే, ఈసారి భద్రతా ఏర్పాట్లు మరింత కఠినంగా ఏర్పాటు చేశారు. ఒక వేళ చర్చలు సఫలమైతే, యూఎస్ -ఇరాన్ అగ్రనేతలు ఒప్పందంపై సంతకాలు చేయడానికి ఇస్లామాబాద్ వచ్చే అవకాశం ఉందని భద్రతా విశ్లేషకుడు సయ్యద్ మొహమ్మద్? అలీ అభిప్రాయపడ్డారు.

# రేవంత్‌కు కడుపు మంట.!.

మొదటిపేజీ తరువాయి – రేవంత్ అసత్య లీక్ లు ఇస్తునే ఉంటాడని ఎద్దేవా చేశారు. రేవంత్‌కు కడుపు మంట.!. ఢిల్లీ పర్యటనపై హరీష్ రావు కీలక వ్యాఖ్యలు. తెలంగాణ రాజకీయాలు కాకరేపుతున్నాయి. నేతలు ఒకరిపైమరొకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. ఎక్కడ చాన్స్ దొరికిన కూడా అస్సలు వెనక్కు తగ్గడంలేదు.తమ పదునైన వాగ్బాణాలతో ఆరోపణల అస్త్రాలను సంధించుకుంటున్నారు. ఈ క్రమంలో జగిత్యాలలో నిన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. ముఖ్యంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ కు రాజీనామా చేసి బీఆర్ఎస్ కండువ కప్పుకున్నారు. ఈ క్రమంలో హరీష్ రావు ఢిల్లీకి వెళ్లడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఒకవైపు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరడం హరీష్ రావుకు ఇష్టంలేదని ప్రచారం జరిగింది. బీజేపీతో కలిసి హరీష్ రావు కాషాయం కండువ కప్పుకుంటారని ప్రచారం జరిగింది. దీనిపై తాజాగా.. హరీష్ రావు క్లారిటీ ఇచ్చారు. తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తాను ఢిల్లీకి వెళ్లానని ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. వినోద్ కుమార్ తదితరులం ఢిల్లీకి వెళ్లి అక్కడి లాయర్లతో భేటి అయినట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు చెప్పారు. కానీ తన పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని, మీడియా వాళ్లతో అర్థం లేని బ్రేకింగ్‌లు పెట్టించారని ఫైర్ అయ్యారు. విషయం ఉన్న వారు ఎవరైనా ఇలాంటి పనులు చేయరని, విషయం లేనివారే ఇలా చేస్తారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా రేపు ఓటుకు నోటు కేసు కూడా సుప్రీంకోర్టులో విచారణకు రానుందని, ఆ కేసు గురించి లాయర్లతో చర్చించామని అన్నారు. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనామక లాయర్‌ను పెట్టారని విమర్శించారు. నిందితుల తరపున మాత్రం ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారని చెప్పారు. రేపటి విచారణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముద్దాయిగా ఉన్నారని, గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్ గాంధీతో, ఉదయం బీజేపీ నేతలతో, మంత్రులతో తిరుగుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిన్న బయటకు వచ్చినందనే రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేశారని విమర్శించారు. తెలంగాణలో యూత్ సచ్చిపోయిన్రా..?.. జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరికపై కవిత సంచలన వ్యాఖ్యలు.. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సిన సొమ్మును పంట చేతికి వచ్చాక ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి సభలను చూస్తే సీఎంకు, కేసీఆర్ కు ఉన్న ప్రజాబలం ఏంటో తెలిసి పోయిందన్నారు. ముఖ్యంగా రాబోయేది మరల బీఆర్ఎస్ ప్రభుత్వమే అని హరీష్ రావు జోస్యం చెప్పారు.

# కేరళలో ఘోర విషాదం...

మొదటిపేజీ తరువాయి – జరిగిన భారీ పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భారతదేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయ ఉత్సవాల్లో ఒకటైన త్రిస్సూర్ పూరం కోసం బాణసంచా సిద్ధం చేస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పేలుడు ధాటికి భారీగా మంటలు ఎగసిపడి, ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకోవడంతో కార్మికులు, స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రతి ఏటా మలయాళ నెల 'మాడం'లో పూరం నక్షత్రం రోజున త్రిస్సూర్‌లోని వడక్కునాథన్ ఆలయంలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఆసియాలోనే అతిపెద్ద పండుగల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఈ వేడుకకు పది లక్షలకు పైగా భక్తులు హాజరవుతారు. ఈ ఉత్సవాల్లో బాణసంచా ప్రదర్శన చాలా ప్రత్యేకం. దీనికోసం సిద్ధం చేస్తున్న షెడ్‌లోనే ప్రమాదం సంభవించింది. ఈ ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి నిపుణులైన వైద్యులను రప్పిస్తామని ఆయన అన్నారు. పోలీస్, ఫైర్, ఆరోగ్య, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల సమన్వయంతో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం త్రిస్సూర్ మెడికల్ కాలేజీలో 13 మంది చికిత్స పొందుతున్నారని, వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. బాణసంచా నిల్వ, నిర్వహణలో భద్రతా లోపాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ విషాద ఘటనతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈ ఉత్సవాలపై విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కూకట్పల్లి ఎమ్మెల్యే: మాధవరం కృష్ణారావు





**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 21:** మంగళవారం మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి కెపిహెచ్బి డివిజన్ శ్రీల పార్క్ వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం నందు జరుగుతున్నటువంటి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వేద పండితులు వారికి ఆశీర్వాదం అందించారు... అనంతరం మీరా మాధవరం కృష్ణారావు మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కలసి 6వ ఫేస్ లోని శివాలయం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్, సీనియర్ నాయకులు శ్యామల రాజ, ఆలయ కమిటీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక వికాసానికి, ఐక్యతకు ద్రోహదా పడతాయి పడతాయి: కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 21:** క్రీడలు శారీరక మానసిక వికాసానికి వ్యక్తుల మధ్య రాష్ట్రాలు దేశాల మధ్య కూడా అవినాభావ సంబంధాలు నెలకొల్పడానికి దోహదపడతాయని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఇటీవల సనత్ నగర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మూసాపేట హనుమాన్ వ్యాయామశాల తరఫున పాల్గొన్న పాతపల్లి శివశంకర్ 59 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కూకట్పల్లి లో గల శ్రీ హేమ దుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రమేష్ నీ మర్యాదపూర్వకంగా కలవగా శాలువాతో శంకర్ ను సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని మరిన్ని మెడల్స్ సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, శ్రీనివాస్ ,రామారావు, అక్బర్ ,నరేందర్ ,మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసుల నిందితుడు అరెస్ట్: జగద్గిరిగుట్ట డీఐ



**వన్ నేషన్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 21:** జగద్గిరిగుట్ట పోలీసులు చాకచక్యంగా పనిచేసి పలువురు చోరీ కేసుల్లో పాల్గొన్న ఒక అలవాటు నేరస్థుడిని పట్టుకుని, దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. తేదీ: 21.04.2026 న విశ్వసనీయ సమాచారం ఆధారంగా మొహమ్మద్ సమీర్ ఖాన్ (24 సంవత్సరాలు), నివాసం: కోవ్వూర్, సికింద్రాబాద్, ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు మద్యం, గంజాయి అలవాట్లకు బానిసై, విలాసవంతమైన జీవితానికి డబ్బు కోసం చోరీలకు పాల్పడినట్లు అంగీకరించాడు. జగద్గిరిగుట్టతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా చోరీలు చేసినట్లు ఒప్పుకున్నాడు.

**కేసుల వివరాలు:** ఆల్విన్ కాలనీ నుండి ఖువీ బైక్ మరియు మొబైల్ ఫోన్ల చోరీ శుభోదయ కాలనీ నుండి ూమా జూపిటర్ స్కూటీ చోరీ

**నేర విధానం:** నిందితుడు రాత్రి సమయంలో పార్క్ చేసిన వాహనాలు, లాక్ చేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని, తాళాలు పగలగొట్టి లేదా ఓపెన్ హౌస్‌లలోకి ప్రవేశించి బైక్‌లు, మొబైల్ ఫోన్లు దొంగిలించేవాడు.

స్వాధీనం చేసిన ఆస్తి:

ఒక Samsung మొబైల్ ఫోన్

ఒక OPPO మొబైల్ ఫోన్

ఒక TVS జూపిటర్ స్కూటీ ఒక ఖువీ 200 బైక్

పై రెండు బైకులను నిందితుడి ఇంటి వద్ద నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో మాధాపూర్, సనత్‌నగర్, కూకట్‌పల్లి, ఎస్.ఆర్. నగర్, బేగంపేట్, అల్లాపూర్ ప్రాంతాల్లో పలుచోట్ల చోరీ కేసుల్లో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన వ్యక్తిగా గుర్తించారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్, జగద్గిరిగుట్ట నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## గోవు ప్రాధాన్యతను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత పెద్దలది: బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు






**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 21:** మంగళవారం 9వ ఫేస్ శ్రీశ్రీశ్రీ విజయ గణపతి ఆలయం నందు ధర్మవర్ధిని ట్రస్ట్ మరియు శ్రీశ్రీశ్రీ విజయ గణపతి దేవాలయం సంయుక్త నిర్వహణ వారి ఆధ్వర్యంలో గోవు సంబంధిత చిత్ర మాలిక తో కూడిన అపురూపమైన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా.. గో ప్రాధాన్యత పై బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమము జరిగింది ...ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆ కార్యక్రమంలో పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవు ప్రాధాన్యతను భావితరాలకు తెలియచెప్పేలా పెద్దలందరూ కూడా ముందుకు వెళ్లాలని... బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దివ్య ప్రవచనంచే గో ప్రాధాన్యత విశిష్టతను తెలుసుకుని పునీతులు కావాలని ఆకాంక్షించారు.. కార్యక్రమంలో శాంత బయోటెక్ వరప్రసాద్, క్యాలెండర్ ఆర్టిస్ట్ రవి కిషోర్, ఆడిటర్ ఏవి రెడ్డి, పరమేశ్వరరావు , దేవాలయ సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోల్డ్ మెడికల్ సాధించిన అంబేద్కర్ నగర్ కి చెందిన జిమ్ ట్రైనర్,పాతపల్లి శివ శంకర్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 21:** తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్ కంపిటేషన్ సనత్ నగర్ లో 18,19తేదిలో జరిగింది. అందులో మూసాపేట్ హనుమాన్ వ్యంశాల నుండి పోటీలో దిగిన పాతపల్లి శివశంకర్, కి 59కెటిగిలో 1st ప్లేస్ ఏ గోల్డ్ మెడల్. సాధించడం జరిగింది ఈ కార్యక్రమం కూకట్పల్లి మీరా శ్రీ మాధవరం కృష్ణ రావు, మాజి కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్,షాల్వాతో సన్మానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ నగర్ మాజి అదేక్షలు పాతపల్లి కృష్ణ కేశమోని రమేష్ యాదవ్, ఇతరులు పాల్గొన్నారు

# రేపట్నుంచే ఆర్టీసీ సమ్మె

### నేటి అర్ధరాత్రి నుంచే నిలిచిపోనున్న బస్సులు

### ఇదే చివరి సమ్మె కావాలి: జేఏసీ




**నిజం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 21:** ఆర్టీసీ కార్మికులు బుధవారం నుంచి సమ్మెకు దిగబోతున్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి కార్యాచరణ లేకపోవడంతో సమ్మె తథ్యమని స్పష్టమవుతున్నది. ఇదే జరిగితే మంగళవారం అర్ధరాత్రి నుంచే మొదటి డ్యూటీ బస్సులు డిపోలకే పరిమితం కానున్నాయి. ఈలోగా సమ్మెను నిరోధించేందుకు ప్రభుత్వం ఏవైనా చర్యలు చేపడితే తప్ప ఈ నెల 22 నుంచి సమ్మె యధాతథంగా కొనసాగుతుందని ఆర్టీసీ కార్మిక సంఘాలు చెప్తున్నా యి. సమ్మె గడువు దగ్గరపడుతున్నా ప్రభు త్వం నుంచి చర్చల ఊసే లేకపోవడంపై ఆర్టీసీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పరిష్కారానికి సీఎం చొరవ తీసుకోకపోతే కచ్చితంగా సమ్మె జరుగుతుందని తేల్చిచెప్తున్నారు. నిరుడు మే 6న సమ్మెకు దిగనున్నట్టు ప్రకటించిన ఆర్టీసీ కార్మికులతో ప్రభు త్వం చర్చలు జరిపి, సమ్మెకు వెళ్లకుండా అడ్డుకున్నది. ఇప్పుడు ప్రభుత్వంలో ఎలాంటి చల నం లేకపోవడంతో సమ్మెకు వెళ్లడమే సరైన నిర్ణయమని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ భావిస్తున్నది. సమ్మెకు వెళ్తున్న కార్మికులపై పలు డిపోల్లో అధికారులు ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఆ ఆంక్షలకు వెరవకుండా సమ్మెకు తరలిరావాలని కార్మికులకు జేఏసీ పిలుపునిచ్చింది. కార్మికులు ఐక్యతతో గట్టిగా పోడాడితే ఆర్టీసీలో ఇదే చివరి సమ్మె అవుతుందని జేఏసీ నేతలు చెప్తున్నారు. తమతో ప్రభుత్వం ఎలాంటి చర్చలు జరుపకపోతే మంగళవారం అర్ధరాత్రి నుంచే బస్సులు డిపోల్లో ఆగిపోతాయని, బుధవారం ఉద యం నుంచే సమ్మె పూర్తిస్థాయిలో ప్రారంభమవుతుందని చెప్తున్నారు.

**ముఖ్యమంత్రిపైనే భారం**

ఆర్టీసీ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపుపై యాజమాన్యం పూర్తిగా చేతులెత్తేసే దిశ గా అడుగులు వేస్తున్నది. అందులో భాగంగా సమ్మె డిమాండ్లతో తమకు ఎలాంటి సం బంధం లేదని లేబర్ కమిషన్‌కు పంపిన లేఖలో స్పష్టం చేసింది. దీంతో సీఎం నేరుగా రంగంలోకి దిగితే తప్ప తమ సమస్యలకు పరిష్కారం లభించదని కార్మికులు భావిస్తున్నా రు. మంగళవారం సాయంత్రంలోగా తమ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలువకపోతే సమ్మె తథ్యమని స్పష్టం చేస్తున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు కార్మిక సంఘాలపై నిషేధం ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలన్న ప్రధాన డిమాండ్లు మినహా మిగతా డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం సుముఖంగా ఉన్నట్టు తెలుస్తున్నది. కానీ, ప్రధాన డిమాండ్లను పరిష్కరించకుండా ఆర్టీసీ కార్మికుల సమ్మెను నిరోధించడం ఎలాగన్న దానిపై తర్జన భర్జన కొనసాగుతున్నది.

**సమ్మెకు కలిసి వస్తామన్న ఇతర సంఘాలు**

దీర్ఘకాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ఎన్నో వినతులు సమర్పించినా స్పందన లేకపోవడంతో తాము సైతం సమ్మెకు కలిసి వస్తామని జేఏసీలో లేని కార్మిక సంఘాల నేతలు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం మీడియా సమావేశం నిర్వహించి, తమ కార్యాచరణ ప్రకటించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు యూనియన్ల పునరుద్ధరించాలని, 2021, 2025 వేతన సవరణ, 2017 పీఆర్సీ బకాయిలు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సహా అన్ని సమస్యలను మంగళవారం మధ్యాహ్నంలోగా పరిష్కరించాలని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. లేనిపక్షంలో 22 నుంచి జరిగే సమ్మెకు తాము కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు.

# జస్ట్ 20 నిమిషాల్లో ఏకంగా 1,320 కిలోల బియ్యం వండేయొచ్చు.. తిరుమలలో కొత్త స్టీమ్ పాత్రలు




**నిజం న్యూస్ తిరుమల, ఏప్రిల్ 21:** తిరుమల మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో నిత్యం వేలాదిమంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతోంది. ప్రతిరోజూ వేలాదిమంది భక్తులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం స్వీకరిస్తుంటారు.దీంతో అన్న ప్రసాద కేంద్రంలో కీలకమైన కిచెన్ ఆధునీకీకరణపై టీటీడీ ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం ఉన్న స్టీమ్ పాత్రల స్థానంలో కొత్తవి తీసుకొచ్చారు.. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం వెనుక ఉన్న స్థలంలో ఓ షెడ్డును నిర్మించి 22 స్టీమ్ పాత్రల్ని ఏర్పాటు చేయనున్నారు. టీటీడీ గతంలో 50వేలమంది భక్తుల అవసరాలకు సరిపడా కిచెన్, నాలుగు హాల్స్ నిర్మించింది. అయితే ఆ తర్వాత పరిస్థితులు మారాయి.. భక్తుల రద్దీ పెరిగింది. ఇటీవల కాలంలో భక్తుల రద్దీ పెరగడంతో ప్రస్తుతం ఉన్న స్టీమ్ పాత్రల్లో ఆపకుండా వంటలు చేయాల్సి వస్తోంది. ఈ ప్రభావంతో స్టీమ్ పాత్రలు తరచూ మొరాయిస్తున్నాయి. టీటీడీ అన్న ప్రసాద కేంద్రంలో కిచెన్ ఆధునీకీకరణ కోసం దాతలు ఈ అత్యాధునిక పాత్రలను విరాళంగా ఇచ్చారు. ఈ కొత్త స్టీమ్ పాత్రలు ఒక్కో దానిలో 60 కిలోల చొప్పున 22 పాత్రల్లో ఒకేసారి 1,320 కిలోల బియ్యాన్ని ఉడికించవచ్చని చెబుతున్నారు. గతంలో అన్నం తయారీకి 25 నిమిషాలు సమయం పడితే.. ఈ కొత్త స్టీమ్ పాత్రలతో 15 నుంచి 20 నిమిషాల్లోనే అన్నం వండటం పూర్తవుతుంది అంటున్నారు. ఒంటిమిట్టలో శ్రీరామనవమి సమయంలో ఇప్పటికే ఈ తరహా పాత్రలను వినియోగించగా.. అక్కడ ప్రయోగం సక్సెస్ కావడంతో త్వరలోనే తిరుమలలో పూర్తిస్థాయిలో వినియోగించనున్నారు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలోని కిచెన్‌లో 22 వంట పాత్రలు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు వడ్డించే మెనూలో కొన్ని కొత్తవి చేర్చారు. దీనికి తోడు గతంలో రోజుకు 50వేలమంది భక్తులు వస్తుండగా.. ఇప్పుడు 75వేల మంది వరకు అన్నప్రసాదం స్వీకరిస్తున్నారనే అంచనాలు ఉన్నాయి. ఇక వరుస సెలవులు, రద్దీ రోజులు, పండుగ సమయాల్లో 1.50 లక్షలమంది భక్తులు వస్తున్నారు. ఈ క్రమంలో స్టీమ్ పాత్రల్ని ఎక్కువ గంటలు ఉపయోగించాల్సి వస్తోంది. ఈ క్రమంలోనే కొత్త వాటిని తీసుకొచ్చారు. తిరుమలలో ఏర్పాటు చేయబోతున్న 22 వంట పాత్రలను ఒక్కొక్కటి రూ.8 లక్షల చొప్పున డొనేషన్‌పై సేకరించినట్లు తెలుస్తోంది. మరోవైపు తిరుమలలో అత్యాధునిక కిచెన్, డైనింగ్ బ్లాక్‌ను నిర్మించేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ ముందుకొచ్చింది. మొత్తం రూ.120 కోట్ల విరాళంతో ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. ఈ మేరకు రిలయన్స్‌తో ఎంవోయూ చేసుకునేందుకు ఇటీవల టీటీడీ పాలకమండలి ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు కిచెన్‌ను ఆటోమేషన్ చేయాలని సూచించారు. అందుకే అన్న ప్రసాద కాంప్లెక్స్ సమీపంలోని అల్లమ్మ తోట దగ్గర కొత్త కిచెన్ ప్లాన్ చేస్తున్నారు. ఈ కిచెన్ నిర్మాణం పూర్తయ్యాక టీటీడీకి అప్పగిస్తారు.. అలాగే టీటీడీ సిబ్బందికి అవసరమైన శిక్షణను కూడా రిలయన్స్ అందించనుంది.

# చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సెల్ ఫోన్లను పంపిణీ చేసిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి





**నిజం న్యూస్ మంచిర్యాల జిల్లా ఏప్రిల్ 21:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ టీచర్లకు అందిస్తున్న సెల్ ఫోన్లను సద్వినియోగం చేసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మండలంలోని లబ్ది దారులకు కల్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి... 37 మంది లబ్ది దారులకు కల్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి...

**వివేక్ సార్ కామెంట్స్**

ప్రజా పాలన కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు... ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఒక్కరికీ లబ్ది చేకూరుతుంది ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు ప్రతి లబ్ది దారులకు ఇవ్వడం జరిగింది గత ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల నిధులతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ప్రజల సొమ్మును వృథా చేసింది నిన్న నేను సీఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రాజెక్టును సందర్శించడం జరిగింది బాల్క సుమన్ నేను తేల్చిన నిధులే ఇప్పుడు ఖర్చు చేస్తున్నారు అని అంటున్నాడు మరి నిధులు ఉంటే ఎప్పుడూ అభివృద్ధి ఎందుకు చేయలేదో ప్రజలకు చెప్పాలి నువ్వు ఏమి అభివృద్ధి చేయలేదనే నిన్ను ఒడగొట్టారు ప్రజలు కేవలం సోషల్ మీడియాను అడ్డు పెట్టుకొని ప్రభుత్వం మీద అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నాడు బాల్క సుమన్ నేను గెలిచాక ఇక్కడ అనేక అభివృద్ధి పనులు చేపట్టాను చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను ఇక్కడ యువతకు ఉపాధి కల్పించడానికి జర్మనీ సంస్థ టామ్ కామ్ తో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది యువకులు జర్మనీలో ఉపాధి పొందాలంటే మా కార్యలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు

# డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం పి.ఏ.డి పై అవగాహన అత్యవసరం

*– డా. డి. ప్రభాకర్, సీనియర్ వాస్క్యులర్, ఎండోవాస్కులర్ సర్జన్, యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్*




కరీంనగర్ టౌన్ **ఏప్రిల్ 21 నిజం న్యూస్:** డయాబెటిస్ ఉన్న వారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పి.ఏ.డి) సమస్య వేగంగా పెరుగుతోందని యశోద హాస్పిటల్స్ (సికింద్రాబాద్ యూనిట్) ప్రముఖ వైద్యులు డా. డి. ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, పి.ఏ.డి పట్ల రోగులకు అవగాహన ఉండటం ప్రాణప్రదమని పేర్కొన్నారు.పి.ఏ.డి అంటే ఏమిటి?: కాళ్లకు, పాదాలకు వెళ్లే రక్తనాళాలు ఇరుకుగా మారడం లేదా మూసుకుపోవడం వల్ల రక్తప్రసరణ తగ్గిపోవడాన్ని పి.ఏ.డి అంటారు. డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉంటుంది. నరాల సమస్య (న్యూరోపతి) కారణంగా కొందరిలో నొప్పి కూడా తెలియకపోవచ్చు, ఇది మరింత ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. సకాలంలో డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించవచ్చు. రక్త చక్కెరను నియంత్రణలో ఉంచుకోవడం, పొగతాగడం పూర్తిగా మానడం చాలా ముఖ్యం. అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని (అంప్యూటేషన్ ) పూర్తిగా నివారించవచ్చని డా. ప్రభాకర్ స్పష్టం చేశారు. కరీంనగర్ ప్రజలకు ఓపిడీ సేవలు కరీంనగర్ జిల్లా వాసుల సౌకర్యార్థం ప్రతి నెల మూడవ మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, కరీంనగర్‌లోని యశోద మెడికల్ సెంటర్‌లో ఓపిడీలు నిర్వహించబడుతున్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. ప్రభాకర్‌తో పాటు యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ సిబ్బంది. నవీన్ చక్రవర్తి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ 2027.. తప్పుకునేది ఎవరు?




టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎన్నడూ లేని విధంగా 2027 సమ్మర్ సీజన్ కోసం భారీ చిత్రాలు క్యూ కడుతున్నాయి. ఒకే ఏడాది, అదీ కేవలం మూడు నాలుగు నెలల గ్యాప్ లోనే టాలీవుడ్ టాప్ హీరోలందరూ బాక్సాఫీస్ బరిలోకి దిగడం అంటే మామూలు విషయం కాదు. వెయ్యి కోట్ల బడ్జెట్ సినిమాలు, పాన్ వరల్డ్ స్థాయి కథలతో మన దర్శకులు బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. అయితే ఈ ప్రకటనలు వినడానికి బాగానే ఉన్నా, ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అనుకున్న టైమ్ కి ఈ సినిమాలన్నీ రావడం కష్టమనే చర్చ ఫిలిం నగర్ లో మొదలైంది. రీసెంట్ గా జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ జూన్ 11న వస్తుందని క్లారిటీ ఇచ్చారు. దీనికంటే ముందే ప్రభాస్ సందీప్ వంగా 'స్పిరిట్' మార్చి 5న, మహేష్ బాబు రాజమౌళి 'వారణాసి' ఏప్రిల్ 7న విడుదల చేయాలని ప్లాన్ లో ఉన్నారు. ఈ లెక్కన చూస్తే ప్రతి నెలా ఒక భారీ సినిమా థియేటర్లను ఊపేయాలి. కానీ షూటింగ్ ప్రోగ్రెస్, నటీనటుల డేట్స్ గమనిస్తే, ఈ షెడ్యూల్స్ అన్నీ తారుమారయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. ప్రభాస్ బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ కోసం తీసుకుంటున్న టైమ్ వల్ల 'స్పిరిట్' సమ్మర్ రేసు నుంచి తప్పుకునే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది..ప్రస్తుతానికి రాజమౌళి 'వారణాసి' మరియు ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ మాత్రమే పక్కాగా సమ్మర్ విండోను లాక్ చేసుకున్నట్లు కనిపిస్తున్నాయి. రాజమౌళి సినిమా అంటే ప్లానింగ్ వేరే లెవల్లో ఉంటుంది కాబట్టి, ఆయన చెప్పిన టైమ్ కి వచ్చే ఛాన్స్ ఉంది. కానీ అల్లు అర్జున్ అట్లీ కాంబోలో వస్తున్న 'రాకా' మాత్రం హెవీ వీఎఫ్ఎక్స్ వర్క్ కారణంగా 2027 సమ్మర్ కి రావడం అసాధ్యమని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. ఒకవేళ స్పిరిట్ గనుక వాయిదా పడితే, మహేష్ బాబు సినిమాకు సోలోగా లక్కీ ఛాన్స్ దక్కుతుంది. సాధారణంగా ఇలాంటి భారీ చిత్రాల మధ్య కనీసం 30 రోజుల గ్యాప్ ఉంటేనే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల ఇంపాక్ట్ ఉండదు. మార్చిలో స్పిరిట్ వచ్చి, ఏప్రిల్ లోనే వారణాసి వస్తే థియేటర్ల షేరింగ్, వసూళ్ల పరంగా ఇబ్బందులు ఎదురవుతాయి. అందుకే మేకర్స్ కూడా ఈ క్లాష్ ఉండకూడదనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, షూటింగ్ స్పీడ్ ను బట్టి రిలీజ్ డేట్స్ లో మరిన్ని మార్పులు ఉండే అవకాశం ఉంది. ఏ హీరో సినిమా ఎప్పుడు వస్తుందో అనే ఉత్కంఠ ఇప్పుడు అభిమానుల్లో మొదలైంది. ఏదేమైనా 2027 సమ్మర్ రేసు చాలా ఆసక్తికరంగా మారనుంది. కొందరు హీరోలు రికార్డుల వేటలో ఉంటే, మరికొందరు క్వాలిటీ కోసం వెనక్కి తగ్గేలా కనిపిస్తున్నారు. భారీ అంచనాలు ఉన్న ఈ సినిమాల్లో ఏది నిలబడుతుంది, ఏది వాయిదా పడుతుందనేది మరికొన్ని నెలల్లో తేలిపోనుంది.





# 'జన నాయగన్' విడుదలపై విజయ్ తండ్రి రియాక్షన్





తమిళ స్టార్ హీరో, టీవీకే అధినేత విజయ్ నటిస్తున్న 'జన నాయగన్' సినిమా వివాదాలపై ఆయన తండ్రి ఎస్.ఏ. చంద్రశేఖర్ తాజాగా స్పందించారు. సెన్సార్ జాప్యం, సినిమా లీక్ కావడం వంటి పరిణామాలు తాము ముందే ఊహించామని ఆయన పేర్కొన్నారు. విజయ్ రాజకీయాల్లోకి వెళ్తున్న తరుణంలో ఇలాంటి అడ్డంకులు సహజమేనని, మూవీ సాఫీగా రిలీజ్ అయ్యుంటేనే తాము ఆశ్చర్యపోయేవాళ్లమని ఆయన అనడం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అన్నీ తెలిసే ఈ ప్రాజెక్ట్ మొదలుపెట్టారు విజయ్ ఈ సినిమాను ఒప్పుకునే ముందే నిర్మాతలను హెచ్చరించారని ఎస్.ఏ. చంద్రశేఖర్ వెల్లడించారు. "నేను పాలిటిక్స్‌లోకి వెళ్తున్నాను.. నాతో సినిమా చేస్తే అడ్డంకులు వస్తాయి, మీకు ఓకేనా?" అని విజయ్ అడిగిన తర్వాతే ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కిందట. అంటే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందుల గురించి విజయ్‌కు ముందే పూర్తి అవగాహన ఉందని ఆయన తండ్రి స్పష్టం చేశారు. రాజకీయాల్లో అడుగుపెడుతున్నప్పుడు ఇలాంటి సవాళ్లు ఎదుర్కోవడం ఒక పోరాటం లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. ~శ్రీంశీ =ఋుం - సమ్మర్ 2027.. తప్పుకునేది ఎవరు? రాజకీయ ప్రత్యర్థుల కుట్ర వల్లే లీక్?: 'జన నాయగన్' సినిమా లీక్ వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని చంద్రశేఖర్ సంచలన ఆరోపణలు చేశారు. విజయ్ ఒక శక్తివంతమైన రాజకీయ ప్రత్యర్థిగా ఎదుగుతుండటంతో, కావాలనే కొందరు ఈ చిత్రాన్ని లీక్ చేశారని ఆయన అన్నారు. కోయంబత్తూరులోని ఒక లోకల్ ఛానల్‌లో ఏకంగా సినిమానే ప్రసారం చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. అయితే ఇక ఇలాంటి చిల్లర వేషాలకు తాము భయపడబోమని, చట్టపరంగా నిందితులను పట్టుకోవడం సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. కుటుంబం కంటే ప్రజలే ముఖ్యం: విజయ్ వ్యక్తిత్వం గురించి చెబుతూ.. తన కొడుకు ఎప్పుడూ ప్రజల పక్షమే ఉంటాడని చంద్రశేఖర్ అన్నారు. "కుటుంబమా? ప్రజలా? అంటే విజయ్ ఎప్పుడూ ప్రజలకే ఓటు వేస్తాడు" అని ఆయన గర్వంగా చెప్పారు. తన కెరీర్‌ను పణంగా పెట్టి అయినా సరే, సమాజం కోసం పని చేయాలనే పట్టుదలతో విజయ్ ఉన్నాడని వివరించారు. ఇక ఈ సినిమా కేవలం ఒక చిత్రం మాత్రమే కాదని, ప్రజలకు ఆయన చెప్పాలనుకున్న ఒక బలమైన సందేశమని ఆయన చెప్పుకొచ్చారు. అడ్డంకులు దాటుకుని వస్తున్న నాయకుడు: హెచ్. వినోద్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జనవరిలోనే విడుదల కావాల్సి ఉన్నా, సెన్సార్ సమస్యల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా 'జన నాయగన్' ప్రేక్షకుల ముందుకు రావడం ఖాయమని విజయ్ తండ్రి ధీమా వ్యక్తం చేశారు. ఇక ఈ వివాదాలు సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచాయని చెప్పవచ్చు. త్వరలోనే అన్ని అడ్డంకులు తొలగిపోయి విజయ్ వెండితెరపై 'జన నాయగన్'గా గర్జించాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.

# సిద్ధు,మీను ఆదర్శం కాబోతున్నారా..?

యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ ప్రధాన పాత్రలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో ఒక వెబ్ సిరీస్ రూపొందబోతుంది. ఇప్పటికే స్టోరీ లైన్ రెడీ అయ్యింది. స్క్రిప్ట్ వర్క్ మొదలైంది. ఒకప్పుడు సినిమాలతో పోల్చితే టీవీ షోలు, సీరియల్స్‌ను చాలా చిన్న చూపు చూసే వారు. కాలక్రమేనా సినిమాలకు ఏమాత్రం తక్కువ కాకుండా టీవీ షో లు, సీరియల్స్ నడిచాయి. సినిమాలతో ఏ స్థాయిలో నటీనటులకు గుర్తింపు దక్కిందో, దాదాపు అదే స్థాయిలో టీవీ షోలతో, సీరియల్స్ తో నటీనటులకు గుర్తింపు దక్కిన విషయం తెల్సిందే. ఇప్పుడు మళ్లీ టీవీల ప్రాభవం తగ్గినట్లుగా అనిపిస్తోంది. ఇప్పుడు సినిమాలతో ఓటీటీ కంటెంట్ పోటీ పడుతోంది. థియేట్రికల్ రిలీజ్ అవుతున్న సినిమాలకు ఏమాత్రం తగ్గకుండా ఓటీటీ వెబ్ సిరీస్‌లు మంచి సక్సెస్‌ను దక్కించుకుని, అత్యధిక ప్రేక్షాభిమానంను సొంతం చేసుకుంటున్న విషయం మనం చూస్తూనే ఉన్నాం. అందుకే మెల్ల మెల్లగా సినిమా స్టార్స్ ఓటీటీ కంటెంట్ లో నటించడం, వెబ్ సిరీస్‌ల్లో నటించడం వంటివి చేస్తున్నారు. హాలీవుడ్‌లో వెబ్ సిరీస్‌ల జోరు.... ఇప్పటికే హాలీవుడ్ స్టార్స్ సినిమాలు, వెబ్ సిరీస్‌లను సమానంగా చూస్తున్నారు. కానీ ఇండియాలో మాత్రం ఆ వ్యత్యాసం క్లీయర్‌గా కనిపిస్తోంది. ఆ వ్యత్యాసం మెల్ల మెల్లగా తగ్గుతూ వస్తోంది. బాలీవుడ్‌కి చెందిన పలువురు స్టార్స్ ఇప్పటికే ఓటీటీ కంటెంట్‌లో నటించేందుకు రెడీ అయ్యారు. కొందరు ఇప్పటికే వెబ్ సిరీస్‌ల్లో నటించి మెప్పించిన విషయం తెల్సిందే. తెలుగు స్టార్ హీరో వెంకటేష్ సైతం వెబ్ సిరీస్‌లో కనిపించాడు. రానాతో కలిసి వెంకటేష్ రానా నాయుడు వెబ్ సిరీస్ లో నటించాడు. అయితే ఆ వెబ్ సిరీస్ పూర్తి స్థాయి తెలుగు సిరీస్ కాకపోవడంతో ప్రేక్షకులు పెద్దగా ఆధరించలేదు. అయితే ఇతర భాషల్లో రానా నాయుడు సిరీస్‌కి మంచి స్పందన దక్కింది. ఇప్పుడు ప్యూర్ తెలుగు వెబ్ సిరీస్ ఒకటి రాబోతుంది. తెలుగులో చాలా వెబ్ సిరీస్‌లు వచ్చాయి. కానీ నోటెడ్ హీరో నటించబోతున్న వెబ్ సిరీస్ ఇదే కావడం విశేషం. సిద్దు జొన్నలగడ్డ హీరోగా వెబ్ సిరీస్... యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ ప్రధాన పాత్రలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో ఒక వెబ్ సిరీస్ రూపొందబోతుంది. ఇప్పటికే స్టోరీ లైన్ రెడీ అయ్యింది. స్క్రిప్ట్ వర్క్ మొదలైంది. మరో వైపు ప్రీ ప్రొడక్షన్ వర్క్ సైతం జరుగుతోంది. ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి ఈ వెబ్ సిరీస్‌కి దర్శకత్వం వహించబోతున్నాడు. ఇప్పటి వరకు స్టార్ హీరోలతో సినిమాలను నిర్మించి పాపులర్ అయిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ ఇప్పుడు వెబ్ సిరీస్ నిర్మాణంలో అడుగు పెట్టడంతో చాలా మంది ఇతర పెద్ద నిర్మాతలకు నాగవంశీ ఆదర్శం కాబోతున్నాడనే టాక్ వినిపిస్తోంది. వెబ్ సిరీస్ అనగానే చిన్న చూపు ఉన్న వారు ఈ వెబ్ సిరీస్ వచ్చిన తర్వాత కచ్చితంగా తమ అభిప్రాయంను మార్చుకుంటారని, హిందీలో మాదిరిగా వెబ్ సిరీస్‌లకు ముందు ముందు టైం రాబోతుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వెబ్ సిరీస్‌లో మీనాక్షి చౌదరి... ఈ భారీ వెబ్ సిరీస్‌లో సిద్దుకు జోడీగా హీరోయిన్ మీనాక్షి చౌదరి నటించబోతుంది. హీరోయిన్‌గా ఫుల్ బిజీగా ఉన్న మీనాక్షి చౌదరి ఇలా వెబ్ సిరీస్‌కు ఓకే చెప్పడం వల్ల చాలా పెద్ద సాహసం చేస్తుందని చెప్పాలి. ఎందుకంటే ఆఫర్లు తక్కువ ఉన్న వారు, పెద్దగా క్రేజ్ లేని వారు, కెరీర్ చివర్లో ఉన్న వారు మాత్రమే వెబ్ కంటెంట్ లో కనిపించేందుకు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. ఇప్పుడు సిద్దు జొన్నలగడ్డ, మీనాక్షి చౌదరిలు వెబ్ సిరీస్‌లు నటిస్తున్న కారణంగా ఇండస్ట్రీలో ఇతర యంగ్ స్టార్స్‌కి వీళ్లు ఆదర్శం కాబోతున్నారు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ వెబ్ సిరీస్ హిట్ అయితే కచ్చితంగా ముందు ముందు యంగ్ హీరోలు వెబ్ సిరీస్‌ల వైపు చూసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. హీరోయిన్స్ సైతం పారితోషికం, ఇతర విషయాలు పక్కన పెట్టి నటిగా నిరూపించుకునేందుకు వెబ్ సిరీస్‌లకు కమిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## అదుపు తప్పిన థై స్లిట్ సొగసు..వీళ్లకు డ్రెస్సింగ్ సెన్స్ నేర్పించేది ఎవరు?



వీరిద్దరి గ్లామర్ డోస్ ముందు సీనియర్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ కొంత వెలవెలబోయిందనే వ్యాఖ్యలు నెట్టింట వినిపిస్తున్నాయి. ముఖ్యంగా థై స్లిట్ లుక్‌లో సారా, వామికా పోటీ పడటంతో నెటిజన్ల మైండ్ బ్లాక్ అవుతోంది. సినిమా ప్రమోషన్స్ అంటే కేవలం ముచ్చట్లు మాత్రమే కాదు.. తారల ఫ్యాషన్ మెరుపులు బోనస్ ట్రీట్ కూడా ఉంటుందనడానికి ఇదో చక్కని ఉదాహరణ. తాజాగా -పతి పత్ని ఔర్ వో 2- చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా సారా అలీ ఖాన్, వామికా గబ్బి, రకుల్ ప్రీత్ సింగ్ ముగ్గురూ కలిసి సందడి చేశారు. అయితే ఈ వేడుకలో సారా అలీ ఖాన్ - వామికా గబ్బి ధరించిన బోలిల్డ్ థై స్లిట్ డ్రెస్సులు అందరి దృష్టిని ఆకర్షించాయి. వీరిద్దరి గ్లామర్ డోస్ ముందు సీనియర్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ కొంత వెలవెలబోయిందనే వ్యాఖ్యలు నెట్టింట వినిపిస్తున్నాయి. ముఖ్యంగా థై స్లిట్ లుక్‌లో సారా, వామికా పోటీ పడటంతో నెటిజన్ల మైండ్ బ్లాక్ అవుతోంది. ఈ ప్రమోషనల్ ఈవెంట్ కోసం సారా అలీ ఖాన్ ఫ్యూచరిస్టిక్ స్నేక్ స్కిన్ డిజైన్‌తో కూడిన సిల్వర్ మెటాలిక్ అవుట్‌ఫిట్‌ను ఎంచుకుంది. హై థై స్లిట్ డ్రెస్ సారాకు అత్యంత స్పెషల్ వైబ్ ని తీసుకొచ్చింది. సాధారణంగా క్లాసీగా కనిపించే సారా ఒక్కసారిగా ఈ రేంజులో రిస్కీ ఫ్యాషన్‌ను ఎంచుకోవడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు వామికా గబ్బి కూడా ఏమాత్రం తగ్గకుండా బ్లాక్ అండ్ వైట్ లెపార్డ్ ప్రింట్ వన్-షోల్డర్ డ్రెస్సులో మెరిసింది. ఆ ఇద్దరు భామల హై స్లిట్ షోని మరింత గ్లామరైజ్ చేసిందనే చెప్పాలి. ~శ్రీంశీ =ఋుం - సమ్మర్ 2027.. తప్పుకునేది ఎవరు? అయితే ఈ ముగ్గురు భామల ఫ్యాషన్ ఎంపికలపై సోషల్ మీడియాలో.. ముఖ్యంగా -రెడిట్-లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్యాషన్ ప్రయోగాలు బావున్నా..ఈ అవుట్‌ఫిట్స్ మరీ చౌకగా అవుట్ డేటెడ్ స్టైల్‌లో ఉన్నాయని కొందరు నెటిజన్లు పెదవి విరిచేస్తున్నారు. --వీరికి డ్రెస్సింగ్ సెన్స్ నేర్పించేది ఎవరు?- అంటూ కొందరు ఎద్దేవా చేస్తుంటే.. సినిమా ప్రమోషన్ కంటే డ్రెస్సుల గురించే ఎక్కువగా మాట్లాడుకుంటున్నారని.. ఇది చిత్ర యూనిట్‌కు ప్రతికూలంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఫైనల్ కౌంట్‌డౌన్‌లో పెద్ది.. మరి ఆ క్లారిటీ వచ్చేదెప్పుడు?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న పెద్ది సినిమా ప్రస్తుతం ఫైనల్ కౌంట్‌డౌన్ దశలోకి చేరుకుంది. మేకర్స్ వెల్లడించిన ప్రకారం, ఈ భారీ ప్రాజెక్ట్ షూటింగ్ పూర్తి కావడానికి కేవలం మరో ఆరు రోజుల వర్క్ మాత్రమే మిగిలి ఉంది. దీంతో చిత్రబృందం లాస్ట్ ల్యాప్‌లో వేగాన్ని పెంచుతూ, ప్రతి ఫ్రేమ్‌పై పూర్తి ఫోకస్‌తో ముందుకు సాగుతోంది. ఈ దశలో ఒకవైపు టెన్షన్ కనిపిస్తుండగా, మరోవైపు షూట్ పూర్తికి చేరుకుంటున్న ఆనందం కూడా టీమ్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. మరో ఇంట్రెస్టింగ్ విషయమేంటంటే సినిమా షూటింగ్ చివరి దశలో ఉండగానే పోస్ట్ ప్రొడక్షన్ పనులు సమాంతరంగా జరగడం. సాధారణంగా షూటింగ్ పూర్తయ్యాక మొదలయ్యే ఈ ప్రక్రియను ముందుగానే ప్రారంభించడం ద్వారా టైమ్ మేనేజ్‌మెంట్‌లో టీమ్ స్పష్టమైన ప్లానింగ్‌ను చూపిస్తోంది. స్పీడ్‌తో పాటు క్వాలిటీని బ్యాలెన్స్ చేయడంలో ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత కనబరుస్తోంది. ఎడిటింగ్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్ ట్రీట్మెంట్ కు సంబంధించిన అన్ని విభాగాలూ సమన్వయంతో పని చేస్తుండటంతో, ఫైనల్ అవుట్‌పుట్‌పై అంచనాలు మరింత పెరుగుతున్నాయి. రీసెంట్ గా మేకర్స్ సెట్స్ నుంచి కొన్ని ఫోటోలను రిలీజ్ చేయగా, ఆ ఫోటోలు కూడా ఈ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. చరణ్‌తో పాటు డైరెక్టర్ బుచ్చిబాబు సాన కనిపించిన ఈ స్టిల్స్, వారి మధ్య ఉన్న క్రియేటివ్ కెమిస్ట్రీని హైలైట్ చేస్తున్నాయి. ఒక విజన్‌ను పంచుకుంటూ, డీటైలింగ్‌పై దృష్టి పెట్టే టీమ్‌గా వారు కనిపిస్తున్నారు. ఈ బాండింగ్ సినిమాకు కీలక బలం అవుతుందనే అభిప్రాయం ఇండస్ట్రీలో వ్యక్తమవుతోంది. కాగా పెద్ది నుంచి ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, సాంగ్స్ ఆడియన్స్ లో మంచి హైప్‌ను క్రియేట్ చేశాయి. ఫ్యాన్స్ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌ను సెలబ్రేట్ చేస్తూ, ఫైనల్ అవుట్‌పుట్‌పై ఆసక్తిని పెంచుతున్నారు. ఈ బజ్‌ను దృష్టిలో పెట్టుకుంటే, పెద్ది కేవలం ఒక సినిమా కాకుండా, ఒక ఈవెంట్‌లా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, ఈ మొత్తం పరిణామాల్లో అత్యంత హైలైట్ అవుతున్న అంశం రిలీజ్ డేట్‌పై పెరుగుతున్న ఆసక్తి. షూటింగ్ పూర్తవ్వడానికి దగ్గరపడుతున్న నేపథ్యంలో, అఫీషియల్ రిలీజ్ డేట్ ను ఎప్పుడు ప్రకటిస్తారన్న ప్రశ్న ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. ముందుగానే పోస్ట్ ప్రొడక్షన్ ప్రారంభం కావడంతో, రిలీజ్ టైమ్‌లైన్ కూడా క్లియర్‌గా రెడీ అయి ఉండొచ్చని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ రిలీజ్ డేట్ కు సంబంధించి ఎప్పుడు అధికారిక ప్రకటన చేస్తారన్నది కీలకంగా మారింది. సరైన టైమింగ్‌లో రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తే, ప్రస్తుతం ఉన్న హైప్‌ను మరింత మైలేజ్ గా మార్చుకునే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే, పెద్ది ఫైనల్ షెడ్యూల్ కేవలం షూట్ ముగింపు మాత్రమే కాదు.. రిలీజ్ స్ట్రాటజీకి కూడా ఇది కీలకమైన దశగా మారింది. అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కోసం ఫ్యాన్స్, ట్రేడ్ వర్గాలు ఎంతో ఎదురుచూస్తున్నాయి.

# రాజా శివాజీతో జెనీలియా కుమారుడి డెబ్యూ!





జెనీలియా-రితేష్ దేశ్‌ముఖ్ దంపతుల చిన్న కుమారుడు రాహిల్ దేశ్‌ముఖ్ 'రాజా శివాజీ' సినిమాతో నటుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు.

తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకున్న 'హాసిని' జెనీలియా తన తనయుడిని వెండితెరకు పరిచయం చేస్తోంది. జెనీలియా-రితేష్ దేశ్‌ముఖ్ దంపతుల చిన్న కుమారుడు రాహిల్ దేశ్‌ముఖ్ 'రాజా శివాజీ' సినిమాతో నటుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథతో తెరకెక్కుతున్న ఈ చారిత్రాత్మక చిత్రంలో రాహిల్ 'బాల శివాజీ'గా కనిపిస్తుండటం విశేషం. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో రాహిల్ పలికించిన హావభావాలు, డైలాగులు చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. 00:00 / 02:25 తండ్రి దర్శకత్వంలో తనయుడి అరంగేట్రం: బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్‌ముఖ్ తన కలల ప్రాజెక్ట్‌గా 'రాజా శివాజీ' చిత్రాన్ని రూపొందించారు. ఈ సినిమాకు ఆయనే స్వయంగా దర్శకత్వం వహించడం విశేషం. తన కుమారుడు రాహిల్‌ను ఒక పవర్‌ఫుల్ చారిత్రాత్మక పాత్ర ద్వారా ఇండస్ట్రీకి పరిచయం చేయాలని రితేష్ ఈ నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా స్టార్ కిడ్స్ లవర్ బాయ్ ఇమేజ్‌తో ఎంట్రీ ఇస్తుంటారు, కానీ రాహిల్ మాత్రం చిన్న వయసులోనే ఒక గొప్ప వీరుడి పాత్రను ఎంచుకుని అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. ట్రైలర్‌లో 'స్వరాజ్యం' గర్జన: ముంబైలో అట్టహాసంగా జరిగిన ట్రైలర్ లాంచ్ వేడుకలో రాహిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ట్రైలర్ ఆరంభంలోనే 'స్వరాజ్యం' గురించి రాహిల్ చెప్పే డైలాగులు రోమాంచితంగా ఉన్నాయి. చిన్ననాటి శివాజీ మహారాజ్ పరాక్రమాన్ని, ఆ పదునైన ఆలోచనలను తన నటనతో రాహిల్ ప్రతిబింబించాడు. కేవలం పదేళ్ల వయసులోనే ఇంతటి ఇంటెన్సిటీతో నటించడం చూస్తుంటే, తండ్రికి తగ్గ తనయుడిగా రాహిల్ పేరు తెచ్చుకోవడం ఖాయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జెనీలియా నిర్మాణంలో 'ఫ్యామిలీ' ప్యాకేజీ: ఈ సినిమాకు మరో విశేషం ఏమిటంటే.. ఇందులో దేశ్‌ముఖ్ ఫ్యామిలీ అంతా భాగమైంది. జెనీలియా స్వయంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తూనే, ఒక కీలక పాత్రలో నటించింది. రితేష్ హీరోగా, దర్శకుడిగా బాధ్యతలు చేపట్టగా, వారి చిన్న కుమారుడు రాహిల్ బాల శివాజీగా వెండితెరపై మెరవబోతున్నాడు. ఇక మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గాథను ఇంత ప్రామాణికంగా, ఒక కుటుంబం అంతా కలిసి నిర్మించడం పట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మే 1న చరిత్ర పునరావృతం: మొత్తానికి 'రాజా శివాజీ' ట్రైలర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. యాక్షన్ సన్నివేశాలు, ఎమోషన్స్, మరియు రాహిల్ ఎంట్రీ ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలవనున్నాయి. మే 1న ఈ చారిత్రాత్మక దృశ్యకావ్యం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఛత్రపతి శివాజీగా రితేష్ గర్జన, బాల శివాజీగా రాహిల్ ముచ్చటైన నటన చూడాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. జెనీలియా తనయుడి సినీ ప్రయాణం ఈ గ్రాండ్ సక్సెస్‌తో మొదలవ్వాలని మనమూ కోరుకుందాం.